సంక్షేమానికి మారుపేరు జగన్మోహన్ రెడ్డి

మంత్రి బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-రాజాం: రాజం నియోజకవర్గం కంచరాం గ్రామంలో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అధ్యక్షతన రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రభుత్వాన్ని,పార్టీని సమన్వయం చేసు కుంటూ కార్యకర్తలు ముందుకు సాగాలన్నారు. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను దేశం యావత్తూ ఎంతో ఆసక్తి కాకుండా తమ రాష్ట్రాల్లో ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి పేదలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైఎస్ఆర్

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్ర శేఖర్, గౌరవ సభ్యులు పాలవలస విక్రాంతి తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్ర మంలో రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పేరాడ తిలక్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, నియోజకవర్గంలో గల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, నూతనంగా నియమింపబడ్డ సచివాలయ కోఆర్డినేటర్లు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా నవరత్నాలు : ఆమాద్మీ

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలను నామమాత్రం గా మార్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ కె.దయా నంద్ విమర్శించారు. కలెక్టరేట్ వద్ద వికలాంగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షల శిబిరాన్ని పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం సందర్శించి సంఘీభావం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుంటిసాకులు చెబుతూ వికలాంగుల పింఛన్లను తొలగించడం దారుణమని, అర్హులైన ప్రతీ వికలాంగులకు రద్దయిన పింఛన్లను వెంటనే పునరు ద్ధరించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఇంచార్జ్ సీర రమేష్ కుమార్, ఎస్. కోట కన్వీనర్ పూసపాటి ప్రతాప్ వర్మ, కో కన్వీనర్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బూరాడ శ్రీనివాస్, నియోజకవర్గం కన్వీనర్ తిప్పాన కోటేశ్వరరావు, సిటీ యూత్ కన్వీనర్ టీవీ నర్సింహులు, కిలాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ కళాశాల లో సెక్యూరిటీస్ మార్కెట్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ పై వర్క్‌షాప్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళా శాలలో సెక్యూరిటీస్ మార్కెట్, పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్" అనే అంశంపై రెండురోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్స్ (ఎన్ఐఎస్ఎఫ్), కోటక్ సెక్యూరిటీలలో ట్రైనర్‌గా ఉన్న శ్రీ శ్రీను మాడెం, రిసోర్స్ పర్సన్‌గా విద్యార్థులకు ఆర్థికరంగం ప్రాముఖ్యత, పరిజ్ఞానం పై శిక్షణ ఇచ్చారు. డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణ్ రావు విద్యార్థులకు జీవితంలో పెట్టుబడి యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి, కామర్స్ అధ్యాపకులు కెప్టెన్ సత్యవేణి, ఆర్.శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-గరివిడి : మండలం లో కాపూశంభాం హై స్కూల్ విద్యార్థినిలు పథకాలు సాధించారు. క్రిందటి వారం తిరుపతి జిల్లా రేణిగుంట లో జరిగిన లిరాష్ట్ర స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల కుస్తీ పోటీల్లోలి పాఠశాల విద్యార్థినిలు పప్పల పావని లిబంగారు పతకంలి, పిల్లా ఉష రజతం, లంక రోస్మిత , రగుమండ అనూష కాంస్యం పథకాలు సాధించారు. వారిని హెచ్ఎం ధూళికేశ్వర్ రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది , ప్రెసిడెంట్ లెంక సుశీలమ్మ , ఎంపీటీసీ టొంపల సంజీవ రావు గ్రామ పెద్దలు సొసైటీ ప్రెసిడెంట్ లెంక శ్రీరాములు అభినందించారు.

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్న వైసీపీ : కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి వైసీపీ ప్రభుత్వం నెట్టేస్తోందని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విమర్శించారు. శృంగవరపుకోట పట్టణంలోని టీడీపీ మండల అధ్యక్షులు జి.ఎస్. నాయుడు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రా నికి' కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. విద్యుత్ బిల్లులు ఎక్కు వగా వచ్చాయనో, ఏదో ఒక సాకు చూపి ప్రభుత్వం పింఛన్లను కుదించే కుట్రల్లో భాగమే పలువురికి నోటీసులు జారీ చేసారంటూ ఆరోపించారు. కాగా ఇదేం ఖర్మ ఫోరమ్ ను ఇంటింటా ప్రచారం చేస్తూ, నింపిన తర్వాత మిస్ కాకుండా ఒక మిస్డ్ కాల్ సర్వీస్ 091-92612 92612 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని, ఒక మిస్డ్ కాల్ చేయిస్తే మీ సమస్య పార్టీ అధిష్టానానికి వెళ్లినట్టుగా తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న , మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజి, సీనియర్ నాయకులు కె.మల్లేశ్వరరావు, పొట్నూరు అప్పలరాజు(సాయిరాం), కార్యకర్తలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

పసుపు సైనికులకు అశ్రునివాళి

విశాలాంధ్ర-చీపురుపల్లి: పసుపు సైనికులకు ఆత్మశాంతి చేకూరాలని చీపురుపల్లి నియోజ కవర్గ టిడిపి నాయకులు కోరారు. చీపురుపల్లి టీడీపీ కార్యాలయం లో నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గంలో జరిగిన తొక్కిసలాటలో అసువులు బాసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు గురువారం శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పైల బలరాం, రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు మాట్లాడుతూ నెల్లూరు లో జరిగిన ఘటన బాధాకరం అని, కార్యక్రమంలో మహంతి రమణ మూర్తి, మహంతి అప్పల నాయుడు,దన్నాన సూరపనాయుడు, గవిడి నాగరాజు, అరతి సాహు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పత్రాలు పంపిణి

విశాలాంధ్ర-దత్తిరాజేరు:జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా వంగర గ్రామంలో గురువారం తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య చే ఏడు గ్రామాలకు చెందిన 212 మంది లబ్దిదారులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేసారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి బూ సర్వే 100 సంవత్సరాల తర్వాత ఈ ప్రభుత్వ హయాంలో జరగడం చాలా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పల నాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాల నాయుడు, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, బొండపల్లి మండలం వైసీపీ నాయకులు బివి ప్రభూజి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, స్థానిక సర్పంచ్ దత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమ్మేటివ్ బి1 పరీక్షల నిర్వహణకై ఏర్పాట్లు

విశాలాంధ్ర-తెర్లాం: జనవరి నెల 2.వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సమ్మేటివ్ బి1 పరీక్షల నిర్వహణ నిమిత్తం మండలానికి చేరుకున్న పరీక్ష పత్రాలు బంగీ లను ఎమ్ ఈ ఓ జే.తిర్నాథ్ పరిశీలించారు. 1.వ తరగతి నుండి 10.వ తరగతి వరకు జరిగే ఈ పరీక్షల నిమిత్తం జారీ చేయబడిన ప్రశ్న పత్రాలు స్కూల్ వారీగా జారీ చేయ బడింది లేనిది పరిశీలించారు.స్కూల్ పిల్లల సంఖ్యకు తగ్గట్టుగా జారీ చేయడం జరిగింది లేనిది పరిశీలించారు.తక్కువ గా ఉన్న స్కూల్స్ కి మరలా జారీచేయుటకు గాను జిల్లా అధికారులకు నివేదించారు. ఈ పరీక్షలు ఏ విధమైన ఆటంకములు లేకుండా సజావుగా జరిగేందుకు అందరూ ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు అందించారు. విద్యా ర్థులు విధిగా ఈ పరీక్షలకు హాజరయ్యేలా చూడాలని, సిలబస్ ప్రకారం విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని హెచ్.ఎం.లను, ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.లు, ఎం.ఆర్.ని సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుని ఖాతాలోకే: ఎమ్మెల్యే బడ్డుకొండ

విశాలాంధ్ర-డెంకాడ: సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారిని ఖాతాలోనే జమ చేస్తామని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే పేర్కొన్నారు మండలంలోని బంటుపల్లి సచివాలయంలో నూతనంగా 40 లక్షలతో నిర్మించిననూతన సచివాలయాన్ని గురువారం ప్రారం భించారు. ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకి గ్రామ ప్రజలు సర్పంచి ఎంపీటీసీ లు ఘనస్వాగతం పలికారు. ముందుగా నూతన సచివాలయాన్ని ప్రారంభించి అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరా తీసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపారాణి ఎమ్మార్వో పి ఆదిలక్ష్మి వ్యవసాయ అధికారి పి నిర్మల వెలుగు అధికారి పి విజయలక్ష్మి గ్రామ కార్యదర్శి డి వాసు సిహెచ్ గౌరీ శంకర్రావు ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నిటి తమ్ము నాయుడు వైస్ ఎంపీపీ కూరాకుల అనిత తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వైద్య సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయనగరంక్రైం: అధునాతన వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవా లని ప్రభుత్వ వైద్య కళాశాల సూపరిండెంట్ డాక్టర్ ఎస్. అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. మిషన్స్ స్మైల్, కాల్గేట్ పామొలివ్ సంయుక్త ఆధ్వర్యంలో గత నాలుగురోజులుగా నగరంలో గల తిరుమల మెడికవర్ ఆసుపత్రి లో నిర్వహించిన గ్రహణం మొర్రి శస్త్ర చికిత్సల ఉచిత వైద్య శిబిరం గురువారం ముగిసింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. అప్పలనాయుడు ప్రసంగిస్తూ గ్రహణం మొర్రి బాధితులకు శస్త్ర చికిత్సలు అందుబాటులోకి రావడం వారి జీవితాల్లో వెలుగును నింపిందని పేర్కొన్నారు. కాల్ గేట్ పామొలివ్, మిషన్స్ స్మైల్, తిరుమల మెడికవర్ వంటి సంస్థలు గ్రహణం మొర్రి బాధితులకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తిరుమల ప్రసాద్, డాక్టర్ తిరుమల ప్రసాద్ తో పాటు తిరుమల మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ పద్మ కుమార్, రఫీ, డాక్టర్ మహేశ్వర రావు, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పి. ఎస్.వి.రామారావు, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ శ్రావణి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ కుష్బూ, స్టాఫ్ అడ్మిన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం, ఆర్ బి కే, వెల్నెస్ సెంటర్ భవనాలు ప్రారంభం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలంలో గల వంగర గ్రామంలో నూతనంగా ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులతో నిర్మించిన సచివాలయం 25 లక్షలు , ఆర్.బి.కె 21.80 లక్షలు, వెల్నెస్ సెంటర్ 17.50 లక్షల నిధులతో భవనాలను గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య గురువారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్, ఏఎంసీ చైర్మన్ వేమల ముత్యాల నాయుడు, మాజీ జెడ్పిటిసి మంత్రి అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, పిఏసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, బొండపల్లి మండల వైసీపీ నాయకులు బివి ప్రభూజీ, స్థానిక సర్పంచ్, దత్తి నారాయణ అప్పలనాయుడు, జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ దత్తి చిరంజీవి, వ్యవసాయ సలహా మండల అధ్యక్షులు దన్నాన త్రినాథ్ రావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, సర్పంచులు, ఎంపీటీసీలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాధవరాయమెట్ట కాలనీలో దాహం కేకలు

నాలుగు రోజులుగా పనిచేయని కుళాయిలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని మాధవరాయమెట్ట కాలనీలో గత నాలుగు రోజులుగా ప్రజలకు తాగునీరు అందడంలేదు. దీంతో కాలనీ వాసులు సమీప పొలాల్లోని బోర్లనుంచి తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలనీకి వచ్చే తాగునీటి సరఫరాలో అవాంతరాలు ఏర్పడిన కారణంగా సరఫరా ఆగినట్లుగా తెలుస్తోంది. కానీ ఈవిషయంలో తాగునీటి సరఫరా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉప సర్పంచ్ అల్లుపద్మలు మండి పడుతున్నారు. తమ పరిపాలనపై ప్రజలలో అసంతృప్తి వచ్చేలా ప్రయత్ని స్తున్నారని, ఈవిషయాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్ళినట్లుగా వారు తెలిపారు. వెంటనే తాగునీటి సరఫరాను పునరుద్ధరించకపోతే తగిన విధంగా పంచాయతీ స్పందిస్తుందని వారు హెచ్చరించారు.

సారికలో 3,600 ఇళ్ల పట్టాల పంపిణీ : కోలగట్ల



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : సొంత ఇళ్లు కట్టుకోవాలన్న పేదల కలలను తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని, రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. కులమతవర్గ విచక్షణ లేకుండా, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. విజయనగరం మండలం సారిక వద్ద రూపొందించిన గృహనిర్మాణ లే అవుట్‌లో, సుమారు 3,600 మందికి పండగ వాతావరణంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి, పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపారు. సారికవద్ద సుమారు 120 ఎకరాల్లో, 4 వేల ప్లాట్లతో మరో లేఅవుట ్ను రూపొందించామని చెప్పారు. లేఅవుట్‌లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని జెసి కోరారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, డిప్యుటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, జెడ్‌పిటిసి కెల్ల శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి ఎస్‌వి రమణమూర్తి, మండల ప్రత్యేకాధికారి అరుణకుమారి, తాశీల్దార్ సిహెచ్ బంగార్రాజు, ఎంపిడిఓ జి.వెంకటరావు, ఇతర మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై దళితుల ఫిర్యాదు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో చెరువు ఆక్రమణకు గురైందని గ్రామానికి చెందిన షెడ్యూలు కులాలకు చెందిన వ్యక్తులు గురువారం తహసిల్దార్ ఎన్ కృష్ణంరాజుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వ్యవసాయ భూములకు సాగునీరు అందించే బారిక బంధనం అదే గ్రామానికి చెందిన భూస్వామి వేమల ప్రసాదు, ఆక్రమించుకోవడంతో పాటు జెసిపి సాయంతో కప్పేస్తున్నాడు. సాగునీరు వనరైన భారికబంద ఆక్రమణకు గురికావడంతో అయ కట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బారిక బంధను భూస్వామి కప్పి వేస్తుండడంతో వారి వ్యవసాయ భూములకు సాగునీరు లేకుండా పోతుందన్నారు. ఆక్రమణపై సచివాలయంలో ఫిర్యాదు చేసినా అ పట్టించుకోక పోవడంతో బుద్ధ జై భీమ్ అభివృద్ధి సేవా సంఘాన్ని ఆశ్రయించారు. సంఘం నేతలు గొల్ల ఈశ్వరరావు లు మండల తహసీల్దారు కృష్ణంరాజును కలిసి చెరువు కప్పివేతపై ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన తహసిల్దార్ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జిల్లా అధ్యక్షుడు కే .దేముడు, మండల అధ్యక్షుడు గొల్ల చిన్న ఈశ్వరరావు, జి .తాతారావు, జి శంకర్రావు ,జి.రవి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి:ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి మూడేళ్ల పాలనలో అమలు చేస్తు న్న సంక్షేమ పథకాలవల్ల ప్రజలు ఆనం దంగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. గురువారం పురపాలక సంఘం 4వ సచివాలయ పరిధిలో గల 9వ వార్డులో గడప గడపకూ .. కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి గడప వద్దకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా ప్రభుత్వాన్నే ప్రజల వద్దకు పంపిన ఏకైక ముఖ్య మంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు,వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర-బెలగాం: గురుకుల, ఆశ్రమ (బాల, బాలికల) వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. ఖాళీభర్తీచేయాలని కోరుతూ పార్వతీ పురం మన్యం జిల్లా డిఆర్ఓ వెంకట్రావుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల, ఆశ్రమ, కెజిబివి, సంక్షేమ వసతి గృహాలల్లో సరైన సిబ్బంది లేక విద్యార్థులు నీరు, కరెంట్ లేక, పారిశుద్ధ్యం లోపించి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇటీవల కాలంలో ఈ బృందం వసతిగృహాల పర్యటనలో భాగంగా ఈ విషయాలన్నీ వెలుగులోకి వచ్చాయన్నారు, మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, వెనకబడిన హాస్టల్ లలో ఏళ్ల తరబడి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు అనేక నెలల నుండి జీతాల బకాయిలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల వసతి గృహాల్లో ఖాళీగాఉన్న పోస్టులను భర్తీ చేయాలని, బకాయి జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, జిల్లా సమితి సభ్యులు, పువ్వల ప్రసాద్, గుజ్జ జనార్ధన్, బొత్స మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-పార్వతీపురం/ గరుగుబిల్లి: మత్స్యరంగానికి ప్రోత్స హించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి కి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి, కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణీ అన్నారు. గురువారం జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో తోటపల్లి రిజర్వాయర్ వద్ద ఆమె చేతుల మీదుగా చేపపిల్ల లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య సంపద పెంపొందించడం ద్వారా మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. కోట వాని వలస, మార్కండ పుట్టి, స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు లబ్ది పొందుతున్నాయని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద గతంలో మత్స్య రైతు భాగస్వామ్యంతో 40 శాతం సబ్సిడీ ద్వారా రెండు లక్షలు చేప విత్తనాలు విడుదల చేయడం జరిగిందని, ప్రస్తుతం 60 శాతం సబ్సిడీ ద్వారా 3 లక్షల చేప పిల్లల విత్తనాలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిచెర్ల బాపూజీ నాయుడు, గరుగుబిల్లి మండలం పరిషత్ అధ్యక్షులు పురిటి రామారావు, జిల్లా మత్స్యశాఖ వైస్ ప్రెసిడెంట్ దాసరి లక్ష్మణరావు, ఎఫ్ డి ఓ టి.నాగమణి, సర్పంచ్ కన్నబాబు, కోటవాని వలస, మార్కండ పుట్టి సంఘ అధ్యక్షులు ఈదల తిరుపతి, మరుముల్ల శ్రీనివాసరావు, గ్రామ మత్స్య సహాయకులు శ్రీకాంత్ ,ప్రదీప్, శ్రీనివాస్, తదితరులు, పాల్గొన్నారు.

విద్యతోనే దేశ భవిష్యత్

ట్యాబుల పంపిణీ లో డిప్యూటీ సిఎం రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట : ప్రతి పేదవాడికి కంప్యూటర్ విద్యను అందించి విద్యతోనే దేశ భవిష్యత్తు సాధ్యపడుతుందని, ప్రపంచం తో పోటీ పడాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని అందుకే ఇంగ్లీష్ చదువుల్లో మిమ్మల్ని ముందుకు తీసుకెళ్తున్నారని దానికోసం ఇంతవరకు 58 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర తేన్నారు. గురువారం పాచిపెంట మినీ గురుకులం పాఠశాల ఆవరణలో 8వ తరగతి విద్యార్థిణి,విద్యార్థులకు 38వేల రూపాయలు విలువచేసే ట్యాబులను పంపిణీ చేశారు. పై కార్యక్రమం పాచిపెంట మండలం విద్యాశాఖ అధికారి పల్లి జోగారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజన్న ముందు గా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన సభను ఉద్దేశించి చిన్నారులతో మాట్లాడుతూ మీరు బడికి వస్తే చాలని మీకు చదువుకు అయ్యే ఖర్చు అంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరిస్తారని ఈరోజు 38 వేల రూపాయలు మించి ధర పలికే ట్యాబులను పంపిణీ చేసి బైజూస్ ద్వారా చదువును అభ్యసించేందుకు మీకు అన్ని రకాలుగా అండగా ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మీ మద్దతు మీ తల్లిదండ్రుల నుంచి మద్దతు ఇప్పించాలని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా మీకు అందించే ఆస్తి ఏమిటంటే చదువేనని,చదువుతోనే గ్రామం నుంచి దేశం వరకు అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోల బాబ్జి పిలుపు నిచ్చారు. పై కార్యక్రమానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్ర జన్ని సింహాచలం, మండల పరిషత్ అధ్యక్షురాలు బి ప్రమీల,మండల పరిషత్తు అభివృద్ధి అధికారి లక్ష్మి కాంత్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అనంత లక్ష్మి, వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టాపు ముత్యాల నాయుడు, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి పి వీరమ నాయుడు, కొటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు, పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,ప్రజలు, అధికార సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ 27సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-బెలగాం: జగనన్న ప్రభుత్వం రద్దు చేసిన 27సంక్షేమ పథకాలను పునరుద్ధరణ చేసి దళిత, గిరిజనులను ఆదుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి, గిరిజన సమాఖ్య జిల్లా సమితి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుజ్జ జనార్ధన, బొత్స మోహనరావు, పువ్వల ప్రసాద్ లు డిమాండ్ చేశారు. రద్దుచేసిన ఎస్సీ, ఎస్టీ 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరణ చేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యచరణ ప్రణాళికను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల ఓట్లతో గద్దె నెక్కిన సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారం అందాక దళిత, గిరిజనులను నిర్లక్ష్యం చేస్తూ, స్వతం త్రం వచ్చినప్పటినుండి ఉన్న సంక్షేమ పథకాలను రద్దు చేసి వాళ్ళ అభివృద్ధిని, హక్కులను కాలరాస్తున్నారని, దళిత, గిరిజన పేటలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆసరాగా ఉన్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ను రద్దు చేసి వాళ్ళను మురికి కూపంలోనే ఉండేలా చేస్తున్నారన్నారు, నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు ఆర్థిక ఆసరాగా ఉన్న ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ లను ఎత్తివేసి, వాళ్ళను ఆర్థికంగా దెబ్బతీసి వెనకబడేటట్లు జగన్ ప్రభుత్వం చేస్తున్నదని, రద్దుచేసిన 27 ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల పునరుద్ధరణ కోసం ఎస్సీ, ఎస్టీల ఐక్య కార్యాచరణతో ఉద్యమిస్తామన్నారు. అందులో భాగంగా జనవరి 5న కలెక్టర్ ఆఫీసు వద్ద ధర్నా, సంక్రాంతి పండుగ తర్వాత రౌండ్ టేబుల్ సమావేశాలు, పాదయాత్రలు, పర్యటనలు చేసి చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దళిత, గిరిజన సంఘాల జిల్లా నాయకులు తోట జీవన్న, గరుగుబిల్లి సూరయ్య, జి. రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లికి ముఖం చాటేయడంతో యువతి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-బెలగాం : ప్రేమించి పెళ్లి విషయంలో ప్రియుడు ముఖం చాటేయడంతో యువతి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలివి. జియ్యమ్మవలస మండలం ద్రాక్షిణి గ్రామానికి చెందిన యువతి అదే గ్రామానికి చెందిన మండంగి సాయి కుమార్ కొన్నాళ్లుగా ప్రేమించుకున్నారు. వారు శారీరకంగా కలిశారు. దీంతో ఇటీవల యువతి తల్లిదండ్రులు వారి ఇంటికి వెళ్లి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా యువకుడు నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన యువతి విశాఖలోని తన సోదరి ఇంట్లో మంగళవారం గాజు పెంకులు నూరి నీటిలో కలిపి తాగింది. కడుపునొప్పి, వాంతులు కావడంతో బుధ వారం పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

జగనన్న సంక్షేమ పాలన మళ్లీ తీసుకుని వచ్చేందుకు సైనికుల్లా పనిచేయాలి : ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అర్హులైన వారందరికీ అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ.. లబ్ధిదారులకు గుర్తు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అఖండ విజయం సాదించేందుకు సచివాలయ కన్వీనర్ లు, వాలంటీర్లు శక్తివంచన లేకుండా పనిచేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి ,కురుపాం ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ కేడర్ కు దిశానిర్దేశం చేశారు. గురువారం పార్వతీ పురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో మండలం లోని ఇరవై సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు ,నూతనంగా నియమించిన అరవై మంది సచివాలయ కన్వీనర్లు ,ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ అఖండ విజయం సాధించటమే లక్ష్యంగా సైనికులకు ధీటుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇంటికుప్పల. గౌరీశంకర్, ఎంపీపీ శెట్టి. పద్మావతి, సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షెక్ నిషార్, ఎంపీటీసీలు స్వామి యాజులు, బంగారు నాయుడు, సంతోషి, వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కెవి.సురేష్ కుమార్, మాజీ ఎఎంసి చైర్మన్ నిమ్మల వెంకటరావు, సర్పంచ్ లు ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధి ధ్యేయం

విశాలాంధ్ర-సీతంపేట : ట్రైఫెడ్ చైర్మన్ రామ్ సిన్హా రత్వ సీతంపేట ఐటిడిఏ పరిధిలో నిర్వ హించబడుతున్న వీడీవీకే కేంద్రాలు ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జీడి, పసుపు, కొండ చీపుర్లు, అగరబత్తీలు, తేనె, చిప్స్ ఉత్పత్తి కేంద్రాలను ట్రైఫెడ్ చైర్మన్ రామ్ సిన రత్వ సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ అధికారులు, జిసిసి అధికారులు, వెలుగు అధికారులతో, విడివికె కేంద్రాలు నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివాసీల అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య సంకల్పమని, ప్రతి ఆదివాసి బిడ్డ వ్యాపారవేత్తగా ఎదగాలని సూచించారు గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం ట్రైఫెడ్ ద్వారా కల్పిస్తామని తెలిపారు, అదేవిధంగా సీతంపేట ఐటీడీఏ లో పైనాపిల్ జ్యూస్ ఫ్యాక్టరీ మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేస్తామని సమావేశంలో తెలిపారు అనంతరం ట్రైఫెడ్ చైర్మన్ కు దుస్సాలువ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి నవ్య, గిరిజన సహకార సంస్థ ఎండి జి సురేష్, ట్రైఫెడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, జిసిసి డి ఎం సంధ్యారాణి, వెలుగు ఏపిడి నారాయణరావు, జిసిసి మేనేజర్లు నరసింహులు, కృష్ణారావు పాల్గొన్నారు.

రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ : సర్పంచ్

విశాలాంధ్ర-కొమరాడ: మండలంలో కోటి పాం గ్రామ పంచాయతీలో గల గుంప గద వలస గ్రామంలో సుమారు 40మంది రైతులకు గురువారం కోటి పాము సర్పంచ్ సుంకర సుగుణ చే పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూములు రీ సర్వే అనంతరం మంజూరు చేసి వైయస్సార్ శాశ్వత భూ హక్కు పాస్ పుస్తకాలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా అందజేస్తుందన్నారు అలాగే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆమె రైతులకు కోరారు ఈ కార్యక్రమంలో వీఆర్వో మహిపతి రైతులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి

భూ పరిపాలన కమిషనర్ సాయిప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రీ సర్వే వేగవంతం చేయాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జి.సాయిప్రసాద్ ఆదేశిం చారు. రీ సర్వేపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమీషనర్ గురు వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విభాగాల వారీగా సిబ్బందిని నియమిం చాలని తద్వారా వేగవంతం కాగలదని ఆయన సూచించారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రీ సర్వే వేగవంతం చేస్తున్నామని తెలిపారు. సిబ్బంది క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారని ఆయన వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, జిల్లా సర్వే, సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు జ్ఞాన వేణి, శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జనవరి 2, 3 తేదీల్లో పంచాయతీల గ్రామసభలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 35గ్రామ పంచాయతీలలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాజ్యాంగబద్ధ గ్రామ సభలు జనవరి 2మరియు 3 తేదీలో నిర్వహించాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి వర్మ తెలిపారు. గ్రామపంచాయతీల్లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలకు 29రకాల అధికారాలు అప్పగించినందున పంచాయతీ క్షేత్రస్థాయి సిబ్బంది అంతా హాజరు కావాలని కోరారు. ఆయా శాఖల సిబ్బంది నివేదికలతో హాజరు కావాలని కోరారు. సర్పంచుల అధ్యక్షతన జరిగే గ్రామ సభలలో క్షేత్ర స్థాయి సిబ్బంది విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామసభలకు హాజరై సమీక్షలో పాల్గొని ప్రజలకు జవాబుదారిగా ఉండటంతో పాటు ప్రత్యేక అధికారి కూడా హాజరు కావాలని కోరారు. జిఓ ఎంఎస్ 791 ప్రకారం ప్రతీశాఖయొక్క క్షేత్ర స్థాయి సిబ్బంది వారిశాఖలకు సంబందించిన నివేదికలు కార్యదర్శిలకు ముందుగానే తప్పనిసరిగా ఇవ్వవలెనని క్షేత్రస్థాయిసిబ్బంది గ్రామసభలకు హాజరై వారి శాఖలప్రగతిని చదివివినిపించి, సమీక్షలో పాల్గొని ప్రజలకు జవాబుదారిగా వుండాలని తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 35గ్రామపంచాయతీలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఐటిడీఏ పీఓ నవ్య

విశాలాంధ్ర-సీతంపేట: సీతంపేట ఏరియా ఆసుపత్రిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి నవ్య సందర్శించారు కోవిడ్ కారణంగా అత్యవసర వైద్య సేవలు నిమిత్తము వెంటిలేటర్ సదుపాయంతో పది బెడ్స్ కోవిడ్ రోగులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు అదే విధంగా ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్నటువంటి ఆక్సిజన్ సిలిండర్ మరమ్మత్తులు చేసి సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాసరావు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యంగా ఉద్యమిద్దాం కార్మిక హక్కులను కాపాడుకుందాం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఐక్యంగా ఉద్యమించి ప్రభుత్వ రంగాన్ని,కార్మిక హక్కులను కపడుకుందమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు రాష్ట్ర మహాసభల నేపథ్యంలో మందసలో ప్రారంభమైన కార్మిక చైతన్య బస్సు యాత్ర విజయనగరానికి చేరుకుంది. బస్సు యాత్రకు సిఐటియు నాయకులు దాసన్నపేట విద్యుత్ భవనం వద్ద ఘన స్వాగతం పలికారు. బస్సు యాత్ర లో ఉన్న వారికి పూల మాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం బైక్ ర్యాలీ తో కోట జంక్షన్ వరకు ర్యాలీగా బస్సు యాత్ర చేరుకుంది.అనంతరం కోట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న చట్టాల స్థానంలో మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసు కొచ్చేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రతిరోజూ దేశభక్తి జపం చేసే బిజెపి విశాఖ ప్లాంటు దక్షిణకొరియా కంపెనీ కట్టబెట్టేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్కీమ్వర్కర్లకు కనీస వేతనం సాగిస్తోందని విమర్శించారు. కుటుంబం బతక డానికి కనీసం రూ.26 వేలు కనీస వేతనంగా ప్రభుత్వమే నిర్ణయించి, దాన్ని అమలు చేయకుండా మోసం చేస్తున్నాయన్నారు. అంగ న్వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా బిజెపి ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం రైల్లు, పోర్టులు, రక్షణ, విద్యుత్తో సహా అన్ని రంగాలను ప్రయివేటువరం చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రయివేటీకరణ జరిగితే ఛార్జీలు పెరిగి ప్రజలపై భారాలు పెరుగుతాయని తెలిపారు. రాష్ట్ర సంపదను జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ఆదానీకి కట్ట బెడుతోందని చెప్పారు. గంగవరం, కృష్ణపట్నం పోర్టులను ఆదానీకి అప్పగించిందన్నారు. సభలో సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్,నాయకులు టివి రమణ,రెడ్డి శంకరరావు, యు ఎస్ రవికుమార్, ఏ.జగన్మోహన్,బి.రమణ, బి.సుధారాణి, కృష్ణమ్మ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

బజాజ్ పల్సర్ కొత్త వెర్షన్‌ను ఆవిష్కరణ

విశాలాంధ్ర - వేపాడ : నియోజకవర్గంలోని కొత్తవలస మెయిన్ రోడ్డులో శ్రీ శివ పార్వతి బజాజ్ షోరూమ్ లో పల్సర్ బైక్ పి150 కొత్త వెర్షన్‌ను స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షో రూమ్ అధినేత దొగ్గ నాగ స్వప్నను బైక్లో పొందుపర్చిన అంశాలపై ఆరా తీశారు.గతంలో వచ్చిన పల్సర్ బైక్ బరువు ఎక్కువుగా ఉండగా ఈ బైక్ బరువు తగ్గించడం, లైటింగ్‌లో గణనీయ మార్పులు చేర్పులు చేయడం, స్పీడో మీటర్ ను కూడా ఆకర్షణీయంగా తీర్చి దిద్దడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బైక్‌ను స్టార్ట్ చేసి సవారీ కూడా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్ యువతను బాగా ఆకర్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు,డీసీసీబీ చైర్మన్ చిన రాము నాయుడు, కొత్తవలస, లక్కవరపు కోట,వేపాడ ఎంపీపీలు నీలంశెట్టి గోపమ్మ, గేదెల శ్రీనివాసరావు, దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ సభ్యురాలు తూర్పాటి వరలక్ష్మి, వేపాడ మండలపార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, వైసీపీ నాయకులు మెరపల సత్యనారాయణ, కోలా సతీష్,ఎడ్ల సత్యారావు,రుద్ర వెంకటరావు, ఆకుల సత్యనారాయణ పాల్గొన్నారు.

శిష్టకరణాలను బీసీ జాబితాలో చేర్చేందుకు కృషి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శిష్టకరణాలను కేంద్ర బీసీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు డాక్టర్ జి వి ఎల్ నర్సింగరావు హామీ ఇచ్చినట్లు ఓబిసి కన్వీనర్ ఎం సింహగిరి పట్నాయక్ తెలిపారు. 1980లో బీసీ మండల్ కమిషన్ శిష్ట కరణాలను ఓబీసీలో చేర్చాలని సిఫార్సు చేసినట్లు ఇటీవల నరేంద్ర మోడీని కలిసి విషయంపై వినతి పత్రం సమర్పించా మన్నారు. అదేవిధంగా డిసెంబర్ 22 జాతీయ బీసీ కమిషన్ న్యూఢిల్లీ ముందు తమ వాదనను కూడా వినిపించామని తెలిపారు. దీనికి సంబంధించిన విషయాలను విశాఖ పట్నం బిజెపి కార్యాలయానికి విచ్చేసిన జీవీఎల్‌కు రాష్ట్ర అధ్యక్షులు పోలు మహంతి ఉమామహేశ్వరరావు నేతృత్వంలో వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన నాయకులతో కలిసి వివరించమన్నారు. కేంద్ర బీసీ జాబితాలో చేర్చడానికి జివిఎల్ హామీ ఇచ్చారని తెలిపారు. జీవీఎల్ నరసింహారావు కలిసిన వారిలో కే పావని, ప్రేమకుమారి, ప్రభాకర దాసు, హరిబాబు, పివిటి రమణారావు, వివి.ప్రసాద్ రావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

అనాధలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సామాజిక అవసరాలకు తగిన విధంగా సేవా కార్యక్రమాలు చేసినప్పుడే స్వచ్ఛంద సంస్థలకు గుర్తింపు లభిస్తుందని లిఫ్టింగ్ హ్యాండ్స్ సేవా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్తి అచ్చి రెడ్డి పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్,రామానాయుడు రోడ్డు తదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన పడుకుని చలికి వణుకుతున్న సుమారు 50 మందికి పైగా అనాధలకు దుప్పట్లను పంపిణీ, చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశ్రయమిచ్చే నాధుడు లేక, తీవ్రమైన చలిలో, మంచులో రోడ్డు పక్కన నిద్రిస్తున్నఅనాధలకు తమ సంస్థ తరుపున ఏటా దుప్పట్లు సమకూర్చడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సంస్థ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. సంస్థ తరపున పేద వర్గాలు ఉన్న ప్రాంతాల్లో ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు ఉచితంగా అందించడం ద్వారా వారికి ప్రయోజనం చేకూర్చుతున్నట్లు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు కంది గౌరీ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమంలో సంస్థ కోశాధికారి ఆలుగు వెంకటరావు, అన్నదాన ట్రస్ట్ చైర్మన్ రెయ్యి శంకర్ రెడ్డి, కట్టా రమేష్, విష్ణు గాయత్రి, సోమేశ్, సతీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గెడ్డలుప్పిలో కాలువల్లో పూడిక తీత

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని గెడ్డలుప్పి గ్రామ పంచాయతీలో కాలువల్లో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య నిల్వలు తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ తిరుపతిరావు, కార్యదర్శి మోహన్ తదితరులు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు. తీసిన పూడికను పారిశుధ్య నిల్వలను ట్రాక్టర్లు ద్వారా దూర ప్రాంతానికితరలిస్తున్నారు.

రైస్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - చీపురుపల్లి : నూతనంగా మంజూరైన కార్డు కారులను లబ్ధిదారులకు అందజేసిన చీపురుపల్లి మండల వైసిపి సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువ నాయకులు బెల్లాన వంశీ కృష్ణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి రథసారధి ముఖ్యమంత్రి వర్యులు గౌరవ వై. యస్. జగన్మోహన్ రెడ్డి గారు అలాగే మన నియోజకవర్గం అభివృద్ధి నాయకులు మన ప్రియతమ నేతలు రాష్ట్ర విద్యాశాఖా మాత్యులు శ్రీ బొత్స సత్యనారాయణ గారు, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మజ్జి శ్రీనివాసరావు గారు విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు ఆశీస్సులుతో గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా ప్రభుత్వం చర్యలు చేవడుతుంది ఈ క్రమంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి నూతన బియ్యం కార్డులు మంజూరుకు శ్రీకారం చుట్టింది తొలి అర్ధ సంవత్సరం జూన్ లో, చివర అర్ధ సంవత్సరం డిసెంబర్ లో అప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తును పరిశీలించి కొత్త కార్డులు అందిస్తుంది. ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, మంగళగిరి శ్రీను, గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, ముళ్ళ పైడిరాజు, కర్ణపు అది, గవిడి కల్కి జీవన్, ఒమ్మి భాస్కర్, ప్రభాత్ కుమార్, తదితరులు పాల్గొన్న

గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారాలు

విశాలాంధ్ర - విజయనగరం క్రైమ్ : గ్రామీణ వైద్యుల సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సామాజిక కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. స్థానిక శిల్పారామంలో జరిగిన గ్రామీణ వైద్యుల సంఘం ఆత్మీయ కలయిక సందర్భంగా తెలుగు రాష్ట్రాల లో అత్యధిక (172 సార్లు) రక్త దాత గా సేవలందిస్తున్న బొడ్డేపల్లి రామకృష్ణారావు, విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ ఎల్తా మస్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లోక్సత్తా రాష్ట్ర అధ్యక్షుడు లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జి, గ్రామీణ వైద్యుల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవులు మాట్లాడుతూ సామాజిక సేవలో ముందుకు దూసుకుపోతున్న ఇటువంటి వ్యక్తులను సత్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖకు చెందిన వృందా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వంశీ ధర్, గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ దంపతులు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయితీ భర్తాపురం గ్రామంలో గల వెంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని అహోబిలం జీయర్ స్వామితో కలిసి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు గురువారం దర్శించారు. ఈ సందర్భముగా జీయర్ స్వామి భగవంతుని ప్రవచనాలు, ధనుర్మాస ప్రత్యేకతలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, ఎం.పి.టి.సిలు బొడ్డేటి ఆదిలక్ష్మి, వాకాడ సింహాచలం, మజ్జి దేవి, దారగిరి, వార్డు మెంబర్లు సూరిబాబు, అర్జున, కృష్ణవేణి, మాజీ సర్పంచులు బుజ్జి, వశి వెంకటరావు, మాజీ ఎం.పి.టి.సి తలారి శ్రీను, నాయకులు అప్పలరాజు, మోపాడ గౌరినాయుడు, రామకృష్ణ, మోపాడ శ్రీను, వాకాడ రమణ, గంగరాజు, సూరి అప్పారావు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర - గజపతినగరం : మండల సమైక్య డీఆర్డీఏ మరియు వైయస్సార్ కాంతి పదం ఆధ్వర్యంలో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని బొండా పల్లి గజపతినగరం మెంటాడ రామ భద్రపురం దత్తిరాజేరు మండలాల నుండి సిడి క్యాపిటల్ కింద రుణాలు తీసుకున్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పథక సంచాలకులు కే సావిత్రి హాజరై ఆమె మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆహార ఉత్పత్తులు తయారీ వినోత్తంగా ఉండాలని కరోనా తర్వాత పౌష్టికాహార విలువలు గల ఆహార ఉత్పత్తులు తయారుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఎల్ హెచ్ జయశ్రీ ఎస్‌వి ఈవి ఏపిఎం ఇందిరా దేవి, గజపతినగరం ఏపీఎం యు. జగదీష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపురంలో గ్రామ సభ నిర్వహణ

విశాలాంధ్ర - తెర్లాం : మండలం వెంకటాపురం గ్రామంలోని జరుగుతున్నటువంటి జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా గ్రామ సభ నిర్వహించి సర్వేకు సంబంధించిన గ్రౌండ్ ట్రూతింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఈ సర్వే యొక్క ప్రాధాన్యతను, ఉపయోగాన్ని సంబంధిత రైతులకు గ్రామ పెద్దలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ ఎం.వెంకటరమణ, గ్రామ రెవెన్యూ అధికారి మరియు సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణానికి అదనపు విద్యుత్ సబ్ స్టేషన్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణంలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనపు సబ్ స్టేషన్ ప్రభుత్వం మంజూరు చేసిందని ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఇంజనీర్ కిషోర్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావును కలిసి స్థల మంజూరు కోసం వినతిని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ అధికా రులతో చర్చించి పట్టణానికి ఆనుకొని ఉన్న స్థలాన్ని విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు.

బేబీనాయనకు కృతజ్ఞతలు తెలిపిన భాస్కరరావు

విశాలాంధ్ర - బొబ్బిలి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా.చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు మన బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించి మాజీ మంత్రి ఆర్.వి.ఎస్.కె.రంగారావు (సుజయనాయన), మాజీ ఎమ్మెల్యే తెంటు.లక్షుం నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబినాయన) ప్రతి పాదించిన బొబ్బిలి మండలంకి సంబందించిన అల్లాడ.భాస్కరరావుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధ్యక్షులు ఆదేశాలు జారీచేశారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అల్లాడ భాస్కరరావు చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం బొబ్బిలి కోటలోకి వచ్చి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి బేబినాయనని మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు.

ఎఫ్ఐపీవి టీకాపై శిక్షణ

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో గల గురువారం ఎఫ్ఐపీవి టీకాపై శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సందర్శించారు. పి.పి యూనిట్ వైద్యాధికారి డాక్టర్ విజయమోహన్ ఆధ్వర్యంలో ఎఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐఒ జగన్మోహనరావు మాట్లాడుతూ వస్తున్న సంవత్సరం జనవరి ఒకటి నుండి అమల్లోకి రానున్న ఎఫ్ఐపివి మూడవ డోసు టీకా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, 2023 జూన్ నెల నుండి తొమ్మిది నెలలు నిండిన పిల్లలకు ఈ టీకాను షెడ్యూల్ ప్రకారం వేయాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం ఎన్.ఆర్.సి కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేసి, ఆరోగ్య నివేదిక రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, సూపర్ వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అసంబద్దాలను సవరణ చేసి వెంటనే బదిలీలను చేపట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : షెడ్యూల్ ప్రకారం జీవో నెంబర్ 187, 190 లను సవరణ చేసి వెంటనే బదిలీలను చేపట్టాలని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బుకారి బాబు, పాల్తేరు శ్రీనివాసరావు కోరారు. ఉపాధ్యాయ ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్ని ఖాళీలను చూపించాలని కోరారు. కోర్టు అడ్డంకులతో నిలిచిపోయిన పదోన్నతుల సమస్యలను పరిష్కరించి, వెంటనే అర్హులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న డీఎస్సీ 98 అభ్యర్థులకు బదిలీలైన వెంటనే నియమకాలు చేపట్టాలని కోరారు. సిఫార్సు బదిలీ లేకుండా కౌన్సిలింగ్ విధానాన్ని పరిరక్షించాలని కోరారు. వీరితోపాటు జిల్లా మీడియా ఇన్చార్జి మద్రాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి

విశాలాంధ్ర : దత్తిరాజేరు : మండల పరిధిలో గల కే.కృష్ణాపురం గ్రామంలో సుమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీ చేశారు. అందులో భాగంగా గడసాం గ్రామ సర్పంచ్ నేతేటి దీపిక ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నేతేటి వెంకట రమణ, చైర్మన్ సింగారపు గణపతి, ఉప సర్పంచ్ నేతేటి పద్మ, వైసీపీ నాయకులు బూడి గణపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళలు మునగ మొక్కలను పెంచాలి

విశాలాంధ్ర - గరివిడి : ఈ రోజు గరివిడి మండల సమాఖ్య కార్యాలయం లో మహిళ సంఘం సభ్యులతో నిధులతో పండించిన మునగ మొక్కలను నర్సరీ నుండి గరివిడి మండలం వాకాడ శ్రీను గారు, మీసాల విశ్వేశ్వరరావు గారు చేతుల మీద మహిళా సంఘం సభ్యులకి పంపిణీ చెయ్యడం జరిగింది. మునగ మొక్కలు పెంచి వాటి ద్వారా మహిళలు మంచి పోషకాలు అందిపుచుకోవాలి అని ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయండి : ఎమ్మెల్యే జోగరావు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఇటీవలనే నియోజకవర్గంలో గల పరిధిలో సచివాలయ కన్వీనర్ల నియామకం చేపట్టిన అనంతరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, ఉమ్మడి జిల్లాలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శోభా హైమావతి సమక్షంలో నియోజక వర్గంలో గల మొత్తం 76 సచివాలయాల కన్వీనర్లు వాలంటీర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరితో కలిసి స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని కావున ప్రతి ఒక్క సచివాలయం పరిధిలో గల ఆయా గ్రామాల నుంచి తప్పనిసరిగా సమయానికి హాజరయ్యే విధంగా చూసుకోవాలని అందుకు ప్రతి గ్రామం సర్పంచులు ఎంపీటీసీలు మరియు కన్వీనర్లు, సచివాలయంలో పరిధిలో కౌన్సిలర్లు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు.

శ్రీకనకమహాలక్ష్మీ ఆలయానికి భక్తుల తాకిడి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణంలోని సిటీబస్టాండ్ దరి శ్రీకనకమహాలక్ష్మీ ఆలయంలో మార్గశిరమాసం అనంతరం వచ్చిన పుష్య గురువారం కావడంతో ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయవ్యవస్థాపకులు వెలవలపల్లి క్రుష్ణ గాయత్రీ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం స్నపనం, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి అన్నంతో పూజలు నిర్వహించుకున్నారు.

చేసిన సేవలే గుర్తింపును ఇస్తాయి : జనసేన నాయకులు గురాన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ప్రముఖ వ్యాపారవేత్త, జనసేన పార్టీ యువనేత గురాన అయ్యలు జనసేన పార్టీలో చేరిన సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవా సంఘం మరియు బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు కోయ్యాన లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో మెగా ఫ్యామిలీ అభి మానులు, స్థానిక ఆర్.టి.సి. కాంప్లెక్స్ వద్దనున్న జి.ఎస్.అర్. హోటల్ లో గురువారం ఉదయం గురాన అయ్యలను మర్యాదపూర్వకంగా కలిసి, అయ్యలను సత్కరించారు.అలాగే డిసెంబర్ 23,24తేదీల్లో వాకర్స్ ఇంటర్నేషనల్ 2022 ముగింపు ఉత్సవాల్లో అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ కు ప్రత్యేకమైన సేవా అవార్డులు రావటంతో జనసేన నాయకులు గురాన అయ్యలు, ఆదాడ మోహన రావు, క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు), కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్,ఉపాధ్యక్షుడు లోపింటి కళ్యాణ్ కు మరియు సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యువనేత అయ్యలు మాట్లాడుతూ అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు అభిందనందనీయమని, తక్కువ కాలంలో ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుందని,చేసిన సేవలే గుర్తింపు ను ఇస్తాయని, నడుస్తూ, నడిపిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యము అనే నినాదంతో వాకర్స్ క్లబ్బులు అన్నీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ముక్కి కుమార్, రెయ్యి రాజు, గుల్లపాటి మోహన్ కుమార్, రాజేష్, పత్రి సాయి, ఎంటి రాజేష్, కందివలస సురేష్, ఆనంద్, సాయి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని బల్ల కృష్ణాపురం గ్రామంలో కృషి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో గురువారం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో విశాఖపట్నం అనిల్ నీరుకొండ మెడికల్ కళాశాల వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ వైద్య శిబిరంలో చుట్టు ప్రక్కల గల వివిధ గ్రామాల నుంచి వచ్చిన రోగులు తనిఖీలు నిర్వహించుకున్నారు.రోగులకు వైద్యులు సూర్యవంశీ, కుసేఖాన్, లావణ్య కుమారి, ప్రియాంక సౌమ్య లు వైద్య పరీక్షలు చేసి దాదాపు 350 మంది రోగులకు ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం, కార్యదర్శి నడిమింటి గోపాల నాయుడు, సంయుక్త కార్యదర్శి బివి రమణ సీతానగరం మండలం అధ్యక్షులు పి. సత్యంనాయుడు,ఆచారి, జనార్ధన్ జి తిరుపతి వైసీపీ నాయకులు నడిమింటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - బెలగాం : బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుల తిరుపతి రావు పిలుపునిచ్చారు. స్థానిక బెలగాం సుందరయ్య భవనంలో గురువారం నిర్వహించిన సీపీఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అవలంబిస్తున్న విధానాల వలన రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, అసంఘటితరంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇంతటి అన్యాయం చేస్తున్న బీజేపీ పట్ల రాష్ట్రంలోని వైసిపి, టీడీపీలు రాజీ ధోరణి ప్రదర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయించే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగంలో చేసిన మార్పుల ఫలితంగా ప్రభుత్వ విద్యా వ్యవస్థ సర్వనాశనం కాబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, కార్యదర్శి వర్గ సభ్యులు కోలక అవినాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.1,00,116 విరాళం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట మండలం పుణ్యగిరి వద్ద ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సౌరధ్యంలో నిర్మితమవుతున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పనులను అహోబిలం జీయర్ స్వామి గురువారం పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భముగా చినజీయర్ స్వామివారి మఠానికి చెందిన భక్తుడు ఎమ్.వి.రమణమూర్తిరాజు ఆలయ నిర్మాణమునకు రూ.1,00,116/-ల విరాళం చెక్కును, అహోబిలం జీయర్ స్వామివారి సమక్షములో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సిలు బొడ్డేటి ఆదిలక్ష్మి, వాకాడ సింహాచలం, మజ్జి దేవి, దారగిరి, వార్డు మెంబర్లు సూరిబాబు, అర్జున, కృష్ణవేణి, మాజీ సర్పంచులు బుజ్జి, వశి వెంకటరావు, మాజీ ఎం.పి.టి.సి తలారి శ్రీను, నాయకులు అప్పలరాజు, మోపాడ గౌరినాయుడు, రామకృష్ణ, మోపాడ శ్రీను, వాకాడ రమణ, గంగరాజు, సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఎంపీ అసోసియేషన్ 60 వసంతాల వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 60 వసంతాల వేడుకలను రాష్ట్ర ప్రధాన కార్యాలయం తాడేపల్లి గూడెంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ జయసూర్య, విబిటి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని పార్వతీపురం మన్యం జిల్లా పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 60 వసంతాల వేడుకలకు జాతీయ అధ్యక్షులు ముఖేష్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని ఈ సందర్భంగా అగర్వాల్ మాట్లాడుతూ దేశంలో ఈనాటికి గ్రామాల్లో పేద ప్రజలకు వైద్య సేవలు అందుతున్నాయంటే అవి పియంపిల వల్లే సాధ్యపడుతుందని, పిఎంపీలు లేని సమాజం ఊహించలేనిదని కొనియాడారన్నారు.అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు, పిల్లలను వైద్య విద్య చదివిస్తున్న పి.ఎం.పి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగిందని అనంతరం రాష్ట్ర నూతన అధ్యక్షులుగా తోరాటి ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శిగా విబిటి.రాజు, ఉపాధ్యక్షులుగా గంగుమళ్ల రాంబాబు, కోశాధికారిగా శాఖవరపు వేణుగోపాల్, సహాయ కార్యదర్శిగా కె జనార్ధనలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల పి.ఎం.పి సభ్యులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.

ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : ఘనంగా భారత విద్యార్థి ఫెడరేషన్ 53వ ఆవిర్భావ దినోత్సవం వేడికలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జె.రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కునాయుడు పేట ఆదర్శ పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేశారు.స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదాలతో సమసమాజ స్థాపనకై కృషి చేద్దామని విద్యార్థులు గళం విప్పారు.అలాగే దేశంలో విద్యా వ్యవస్థని నాశనం చేసే నూతన విద్యా విధానం రద్దు చేయాలని స్వాతంత్రం, ప్రజాస్వామ్యం , సోషలిజం జెండాని కళాశాల విద్యార్థి చైతన్య ఆవిష్కరించారు. ఎంతో మంది విద్యార్థి నాయకులు ప్రభుత్వ తూటాలకు, మతోన్మాదుల దాడులకు బలి అయిపోయినా సరె వారి స్ఫూరితో సమస్యల పరిష్కారంకై మరింత ముందడుగు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.హర్ష, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మనోహర్, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాహిత కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలి

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ ప్రజా హిత కార్య క్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు.. గాజులరేగకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జామాన శ్రీనివాసరావు తన జన్మదినాన్ని పురస్కరించుకుని సొంత నిధులతో వందమంది బాక్సింగ్ క్రీడాకారులకు టీ షర్ట్ లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల చేతుల మీదుగా అందజేశారు. క్రీడాకారులు, గాజుల రేగ పార్టీ నాయకులు సమక్షంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల జామాన శ్రీనివాసరావు చేత కేక్ కట్ చేయించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాహిత కార్యక్రమాల పట్ల ఎప్పుడు ముందుంటారని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో, వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాక్సింగ్ క్రీడ బని యన్లను క్రీడాకారులకు అందజేస్తానని జామాన శ్రీనివాసరావు ముందుకు రావడం ఎంతైనా అభినందనీయమన్నారు. నగర మేయర్ శ్రీమతి వెంపటాపు విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజం గురించి ఆలోచించి , తన పుట్టినరోజు నాడు శ్రీనివాసరావు సేవా కార్య క్రమాలు చేపట్టడం ఎంతైనా అభినందనీయ మన్నారు. ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డోలా మన్మథ కుమార్, కార్పొరేటర్లు నడిపెల్లి ఆదినారాయణ, పట్టా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏ.గోటివలసలో చెరకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని ఏగోటివలస గ్రామానికి దగ్గరలో చెరకు కోనుగోలు కేంద్రంను షుగర్ కేన్ డిప్యూటీ కమిషనర్ జివివి సత్యనారాయణ, సంకిలి ఈఐడి ప్యారీ కర్మాగారం ఏజీఎం అప్పారావులు కలసి గురువారం ప్రారంభం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ఈసదవకాశాన్ని వినియోగించుకొని అధిక విస్తీర్ణంలో చెరకు పంటను సాగుచేయాలనీ కోరారు. ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగార పరిధిలోని ప్రతీ చెరుక ముక్కను కర్మాగారం తీసుకుంటుందని చెప్పారు. చెఱకు పూర్తి చేసినంత వరకు కర్మాగారం గానుగ ఆడు తుందన్నారు. ఇప్పటివరకు 31 వేల టన్నుల చెరకు సంకిలికి తరలించామని, డిసెంబర్ 15 వరకు సరఫరా చేసిన చెఱకు కు చెల్లింపులు పూర్తి చేశామని అప్పారావు తెలిపారు. డిసెంబర్ 25 వరకు సరఫరా చేసిన చెఱకకు కూడా చెల్లింపులు గురువారం బ్యాంకులో జమ జమ చేస్తామని చెప్పారు. సంకిలిలో రైతులకు అందించే రాయితీలు బొబ్బిలి రైతులకు కూడా ఇస్తామని, పూర్తి వివరాలు కరపత్రాలలో ముద్రించడమైనదన్నారు. రైతు సోదరులు ఈ సదకాశాన్ని వినియోగించుకొని చెఱకు విస్తీర్ణం పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్దబ్బాయి (భానుప్రసాద్) ముప్పాల మురళి, ముప్పాల వెంకటరమణ, రంభశ్రీను, ఎగోటివలస, చినభోగిలి, కాసాపేట గ్రామాల చెరకు రైతులు పాల్గొన్నారు.